# కామ్రేడ్ జస్వంతరావుకు తుది వీడ్కోలు



నివాళులర్పిస్తున్న ఆయన జీవన సహచరి కామ్రేడ్ శేషమ్మ; ప్రక్కన కామ్రేడ్ ఝూన్సీ, తదితరులు

**హైదరాబాద్, 28-8-2020 :**

27వ తేదీ రాత్రి మరణించిన కామ్రేడ్ జశ్వంతరావు మృతదేహాన్ని గచ్చిబౌలిలోని ప్రైవేటు ఆసుపత్రి నుండి 28వ తేదీ మధ్యాహ్నం స్థానిక రాయదుర్గంలోని స్మశానవాటికకు తరలించారు. అక్కడ అంబులెన్స్‌లో నుండి దించి కామ్రేడ్ జశ్వంత్ మృతదేహాన్ని స్ట్రెచర్‌పై వుంచారు. కుటుంబసభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ విప్లవ పార్టీల ప్రతినిధులు అప్పటికే అక్కడ వేచి వున్నారు. ముఖం కూడా కనిపించకుండా మృతదేహాన్ని ఆసుపత్రి సిబ్బంది కప్పివేసి వుంచటంతో, బరువెక్కిన హృదయాలతో, బాధను దిగమింగుకొని హాజరైన కామ్రేడ్స్ అంతా అమరునికి జోహార్లంటూ ఆగకుండా నినాదాలు చేశారు. మృతదేహంపై ఎర్రజెండా కప్పిన అనంతరం సిపిఐ(ఎం-ఎల్) కేంద్రకమిటి సభ్యులు కా॥ గుర్రం విజయకుమార్, పార్టీ ఏ.పి. రాష్ట్ర నాయకులు కా॥ సింహాద్రి ఝూన్సీ, కా॥ కిషోర్; పార్టీ తెలంగాణా రాష్ట్రకమిటి కార్యదర్శి కా॥ ప్రసాదన్న, రాష్ట్ర నాయకులు కా॥ మోడెం మల్లేష్, కా॥ ఉప్పలయ్యలు కామ్రేడ్ జశ్వంత్ భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కా॥ జశ్వంత్ జీవిత సహచరి కా॥ శేషమ్మ, కుమార్తెలు శైలజ, సౌజన్య, కుమారుడు సుమంత్, ఇతర కుటుంబసభ్యులు విషణ్ణ వదనాలతో పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసి రాష్ట్ర నాయకులు కా॥ రమ, సిపిఐ(ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు కా॥ గోవర్ధన్, సిపిఐ(ఎం-ఎల్) జనశక్తి నాయకులు కా॥ కూరదేవేందర్, కా॥ విమల, ఆర్థిక విశ్లేషకులు కా॥ ముస్తాఖ్; తదితరులు నివాళులర్పించిన అనంతరం విద్యుత్ శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.

ooo